**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 11 | సోమవారం, ఆగస్టు 05, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2



## దట్టమైన అడవుల్లో పాల ధారలా దూకుతున్న జలపాతాలు.. ఎంజాయ్ చేస్తున్న జనం

తెలంగాణ – ఛత్తీస్గఢ్ సరిహద్దు ములుగు జిల్లా అడవుల్లో మరో అద్భుత జలపాతం బయట పడింది. కొండలపై నుండి పాల ధారలు జాలువారుతున్న ఆ జలపాతాల సందర్శకులను తెగ ఆకట్టుకుంటోంది. మంత్రముగ్ధులను చేస్తున్న ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తారు.తెలంగాణ ఛత్తీస్గడ్ సరిహద్దు ములుగు జిల్లా అడవుల్లో మరో అద్భుత జలపాతం బయట పడింది. కొండలపై నుండి పాల ధారలు జాలువారుతున్న ఆ జలపాతాల సందర్శకులను తెగ ఆకట్టుకుంటోంది. మంత్రముగ్ధులను చేస్తున్న ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తారు. సెలవుదినం కావడంతో జలపాతాలు మరింత సందడిగా మారాయి. దాదాపు రెండు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి ఆ జలపాతాలలో సందర్శకులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.తెలంగాణ నయాగరా బొగత జలపాతాలకు సమీపంలో మరో జలపాతం వెలుగులోకి వచ్చింది. తెలంగాణ %–% ఛత్తీస్గఢ్ సరిహద్దు దట్టమైన అడవుల్లో కనువిందు చేస్తున్న ఈ జలపాతాల సందర్శనకు జనం పోటెత్తుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మహితాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఈ జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. మహితాపురం జలపాతం వద్ద పర్యాటకులతో తెగ సందడిగా మారింది. ఈ మధ్య కురిసిన వర్షాలతో జలపాతానికి జలకళను సంతరించుకుంది.జలపాతం సుమారు 120 అడుగుల ఎత్తైన కొండలపై నుండి పాల ధారలా కిందకు దూకుతుంది. మైమరపిస్తున్న ఈ జలపాతం అందాలను చూసేందుకు పర్యాటకులు క్యూ కడుతున్నారు. ఎటు చూసినా కొండలు, గుట్టలు.. దట్టమైన అడవి, పచ్చని చెట్ల నడుమ, ఎత్తైన కొండలపై నుండి జాలువారుతున్న ఈ జలపాతాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివస్తున్నారు. ఈ జలపాతానికి చేరుకోవాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర అటవీ మార్గాన నడుచుకుంటూ వెళ్ళాలి. ప్రకృతి అందాలను వీక్షిస్తూ జలపాతం వద్ద ఈత కొడుతూ కేరింతలతో సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేస్తున్నారు. సెలవు దినం వచ్చిందంటే చాలు ఈ జలపాతాల మరింత సందడిగా మారుతోంది.

## స్వైపింగ్ మిషన్లతో పెట్రోల్ బంకులకు కమీషన్ ఆశ.. బ్యాంక్ అకౌంట్ చూస్తే షాక్




### -అధిక కమిషన్‌కు ఆశపడి స్వైపింగ్ మిషన్లతో డబ్బులు చెల్లిస్తున్నారా.. జాగ్రత్త

డెబిట్, క్రెడిట్ కార్డుల లావాదేవీలు జరిపే స్వైపింగ్ మెషీన్ (పీఓఎస్ యంత్రాలు)లోని ఆప్షన్లను వాడుకుని కేటుగాళ్లు టోకరా వేస్తున్నారు. స్వైపింగ్ మెషీన్‌లతో పెట్రోల్ బంకుల్లో పనిచేసే అమాయక పంపు బాయ్‌లను మోసం చేసి టోకరా వేస్తున్న కేటుగాళ్లను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అధిక కమిషన్‌కు ఆశపడి స్వైపింగ్ మిషన్లతో డబ్బులు చెల్లిస్తున్నారా.. జాగ్రత్త! డెబిట్, క్రెడిట్ కార్డుల లావాదేవీలు జరిపే స్వైపింగ్ మెషీన్ (పీఓఎస్ యంత్రాలు)లోని ఆప్షన్లను వాడుకుని కేటుగాళ్లు టోకరా వేస్తున్నారు. స్వైపింగ్ మెషీన్‌లతో పెట్రోల్ బంకుల్లో పనిచేసే అమాయక పంపు బాయ్‌లను మోసం చేసి టోకరా వేస్తున్న కేటుగాళ్లను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన వేముల శ్రీనివాసరావు, నీలటూరి రవి, మాలపాటి శౌరి, నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన అనాల శివ, కారంపుడి మండలం కొమిడిపాడు గ్రామానికి చెందిన కాడితం సిద్దార్థరెడ్డి ఈజీ మనీ కోసం ముఠాగా ఏర్పడ్డారు. దర్జాగా అందిన కాడికి దోచేస్తున్నారు. తాజాగా నల్లగొండ జిల్లాలో బారీ మోసం వెలుగులోకి వచ్చింది.గతంలో పెట్రోల్ బంకుల్లో పంపు బాయ్‌లుగా, మేనేజర్లుగా పనిచేసిన ఈ ముఠా.. అక్కడ వినియోగించే స్వైపింగ్ మిషన్లలోని ఆప్షన్లపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. టూ వీలర్స్‌పై తిరుగుతూ ఏపీ సరిహద్దుల్లోని పెట్రోల్ బంకుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. పెట్రోల్ బంకులోకి వెళ్లి తమ బంధువు ఆస్పత్రిలో ఉన్నారని, అత్యవసరంగా నగదు కావాలని, తమ క్రెడిట్ కార్డు నుంచి నగదు డ్రా చేసి ఇస్తే కొంత కమీషన్ గా ఇస్తామని సాయం చేయమని వేడుకుంటారు. బంక్ నిర్వాహకులు అంగీకరిస్తే తమ క్రెడిట్ కార్డు నుంచి రూ. 20వేల నుంచి రూ. 30వేల వరకు డ్రా చేస్తారు. ఈ క్రమంలో ముఠా సభ్యులు బంక్ ఆపరేటర్లను మాటల్లో పెట్టి స్వైపింగ్ మిషన్‌ను తమ చేతుల్లోకి తీసుకుని మెషీన్‌లోని 'వాయిడ్' %ూ×ణ% అనే ఆప్షన్ వాడి తాము చేసిన లావాదేవీని రద్దు చేస్తారు. దీంతో డ్రా చేసిన సొమ్ము తిరిగి వారి క్రెడిట్ కార్డులో జమయ్యేది. అలాగే, బంకు నిర్వాహకులు నుంచి నగదు కూడా తీసుకుని ఉడాయిస్తున్నారు.కొన్ని నెలలుగా తెలంగాణ రాష్ట్రంలోని నేరేడుచర్ల, వాడపల్లి, మిర్యాలగూడ పట్టణం, వేముపల్లి, మాడుగులపల్లి, తిప్పర్తి, నల్లగొండ పట్టణంలో పలు పెట్రోల్ బంకుల్లో మోసాలకు పాల్పడింది ఈ ముఠా. ఈ మోసాన్ని గుర్తించిన పెట్రోల్ బంక్ ల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన వేములపల్లి పోలీసులు శెట్టిపాలెం ఎక్స్ రోడ్డు వద్ద నార్కట్‌పల్లి– అద్దంకి రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా స్వైపింగ్ మోసం బయటపడింది.

## పులులతో సహవాసం చేస్తున్న యువ ఎమ్మెల్యే.. ఆయన మరో కోణం చూసి జనం ఫిదా

**అందరికీ ఆయన రాజుల వారసులుగా, ఓ యువ ఎమ్మెల్యేగా మాత్రమే తెలుసు. కానీ ఆయనలో మనకి తెలియని మరో కోణం తెలిస్తే ఆశ్చర్యపోక తప్పదు..! నాడు ఆయన పూర్వీకులకు భయంకరమైన వన్యమృగాలు, పులులు, సింహాలను వేటాడటం హాబీ.**

మీూా ధీుఎఎఋఝఋ%: పులులతో సహవాసం చేస్తున్న యువ ఎమ్మెల్యే.. ఆయన మరో కోణం చూసి జనం ఫిదా!అందరికీ ఆయన రాజుల వారసులుగా, ఓ యువ ఎమ్మెల్యేగా మాత్రమే తెలుసు. కానీ ఆయనలో మనకి తెలియని మరో కోణం తెలిస్తే ఆశ్చర్యపోక తప్పదు..! నాడు ఆయన పూర్వీకులకు భయంకరమైన వన్యమృగాలు, పులులు, సింహాలను వేటాడటం హాబీ. అయితే ఇప్పుడు ఆ రాజుల వారసుడు అదే పులులను దశాబ్దాలుగా సంరక్షిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. . ఇంతకీ అసలు ఎవరా రాజుల వారసులు? వారి హిస్టరీ ఏంటి? ఆ ఎమ్మెల్యే ఎక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని అనుకుంటున్నారా? అయితే ఆయన కోసం తెలుసుకోవాల్సిందే. .!సహజంగా పులులు, సింహాలు అంటే అందరికీ భయం. కానీ ఆయనకు మాత్రం పులులంటే ఇష్టం. ఆ పులులతో రోజుల కొద్దీ గడుపుతారు. అరుదైన పులుల కోసం అభయారణ్యంలో కూడా పర్యటిస్తారు. పులుల కోసం ఇప్పటివరకు అనేక భయంకర అటవీ ప్రాంతాలను సందర్శించారు. ఆయన ఎవరో కాదు.. రంగరావు ప్రస్తుత బొబ్బిలి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు.బొబ్బిలి సంస్థానం అంటే తెలియని వారు ఉండరు. చరిత్రలో బొబ్బిలికి ఒక అరుదైన స్థానం ఉంటుంది. వారి శౌర్యపరాక్రమాలు గురించి చెప్పనవసరం లేదు. 1757 సంవత్సరంలో విజయనగరం గజపతిరాజులకు, బొబ్బిలి రాజులకు మధ్య హోరాహోరీగా సాగిన బొబ్బిలి యుద్ధం ఈ తరం వారిని సైతం గగుర్పాటుకు గురిచేస్తుంది. ఆ యుద్ధంలో బొబ్బిలి రాజుల తెగింపు, త్యాగాలు చరిత్ర పుటల్లో నిలిచిపోయాయి. నాటి బొబ్బిలి రాజులకు అడవుల్లో వేటాడటం అంటే ఎంతో సరదా. భయంకరమైన మృగాలను సైతం బంధించడం ఇష్టం. నాడు రాజులు వేటకు వాడిన తుపాకులు ఇప్పటికీ బొబ్బిలి కోటలోనే మ్యూజియంలో కనిపిస్తాయి.అయితే ఇప్పుడు వారి వారసులు అయిన సుజయ్ కృష్ణ రంగారావు బొబ్బిలి నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా వ్యవహరించగా, ఆయన సోదరుడు ఆర్.వి.ఎస్.కె.కె. రంగరావు ప్రస్తుత బొబ్బిలి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆర్ వి ఎస్ కె కె రంగరావు అంటే స్థానికంగా ఎవరికి తెలియదు. ఈయన బేబీనాయనగానే అందరికీ ఫేమస్. బొబ్బిలి రాజులు రాజరికంలో ఎంత గంభీరంగా ఉండేవారో రాజకీయాల్లో కూడా అంతే హుందాగా వ్యవహరిస్తారు.నిత్యం ప్రజాసేవలో ఉండే బొబ్బిలి యువరాజు, ఎమ్మెల్యే బేబీనాయనకు పులులు అంటే ఇష్టం. వాటిని చూసి మైమరచిపోతుంటారు. వాటి కోసం వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంటారు. రోజుల తరబడి అడవుల్లోనే గడుపుతారు. అలా ఆయన వెళ్లిన ప్రతి ప్రదేశాన్ని, కనిపించిన పులులను ఇతర వన్యప్రాణులను తన కెమెరాల్లో బంధిస్తారు. అలా ఇప్పటివరకు సుమారు యాభై వేలకు పైగా ఫోటోలు తీశారు. పులులను అతికొద్ది దగ్గర నుండి చూసి తన కెమెరాల్లో బంధిస్తారు. పులులను ట్రాక్ చేయడం బేబీనాయనకు ఇష్టం. ఇప్పటివరకు 300 పులులను అతి దగ్గర నుండి చూసి వాటిని తన కెమెరాతో షూట్ చేశారు. వీరి పూర్వీకులు గన్ తో పులులను షూట్ చేస్తే ఈయన అందుకు భిన్నంగా కెమెరా తో షూట్ చేసి ముచ్చట పడుతుంటారు.ఈయన తీసే ఫోటోలు డిస్కవరీ ఛానల్ ను తలదన్నేలా ఉంటాయంటే అతిశయోక్తి కాదు. ఈయన ఫోటోలు తీసేందుకు సుమారు ఇరవై లక్షల విలువైన హై అండ్ టెక్నాలజీ కెమెరాలు వాడతారు. బేబీనాయన దాదాపు ప్రతినెలా టైగర్ ట్రాకింగ్ కి వెళ్లి వాటిని చూసి ఫోటోలు తీసి మురిసిపోతుంటారు. ఈయన ఇప్పటివరకు రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు సౌత్ ఇండియాలోనే దాదాపు అన్ని అభయారణ్యాల్లో పర్యటించారు. ఇందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అంతేకాకుండా సొంత నిధులు ఎంతో వెచ్చించి పులులు సంరక్షణ కోసం ఏళ్ల తరబడి కృషి చేస్తున్నారు.ఇటీవల అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా అమరావతిలో అటవీశాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో బేబీనాయన తీసిన ఫోటోలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బేబీనాయన తీసిన అరుదైన ఫోటోలు చూసి ఆశ్చర్యపోయారు. ఎలా తీస్తారు? ఎక్కడ తీశారు? ఎప్పటి నుండి



తీస్తున్నారు? ఎందుకు మీకు అంత ఇష్టం? అనే అనేక రకాల అంశాల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా బేబీ నాయన పులుల సంరక్షణ కోసం చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకుని ప్రశంసించారు. బేబీనాయనకు, పులులతో పాటు ఇతర వన్యప్రాణుల పై ఉన్న ప్రేమను తెలుసుకొని ఇప్పుడు ఆయన పై విజయనగరం జిల్లావాసులు మరింత అభిమానం పెంచుకుంటున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## నేడు (అనగా) సోమవారం, ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 4

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి (5) రోజుల వరకు జిల్లాలో క్షేత్రస్థాయిలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ పథకంలో భాగంగా నేటి నుండి ఐదు రోజులు పాటు గ్రామాలలో స్వచ్ఛతనం పచ్చదనం పెంపొందించడం కోసం గ్రామ స్థాయి అధికారుల బృందం ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. కొంతమంది జిల్లాస్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులుగా నియమించ బడినందున అందుబాటులో ఉండరు...ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం (అనగా) ఆగస్టు – 5, నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు, కావున జిల్లాలోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమం దరఖాస్తులతో ఈ సోమవారం కలెక్టర్ కార్యాలయమునకు రావద్దని ఆయన కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ న్యాయవాది బాణాల

## శ్యామసుందర్ చారీ గుండె పోటుతో ఆకస్మిక మృతి.



ఆగస్టు 4, 2024 జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ //హుజురాబాద్//: సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ న్యాయవాది శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన బాణాల శ్యామ్సుందర్ చారీ గుండె పోటుతో ఆదివారం తెల్లవారుజామున హుజురాబాద్ పట్టణంలోని తన స్వగృహం వద్ద ఆకస్మికంగా మృతి చెందారు. హుజురాబాద్ కోర్టుల్లో న్యాయవాదిగా పనిచేస్తూనే జర్నలిస్టుగా కూడా రాణిస్తున్నారు. శనివారం హుజురాబాద్ కోర్టులను, సబ్ జైలును జిల్లా జడ్జిలు తనిఖీ చేయగా వారితో పాటు నాల్గంతస్తుల మేరా మెట్ల ద్వారా చురుగ్గానే తనిఖీలో పాల్గోని పత్రికలకు తనవంతుగా పత్రిక ప్రకటన జారీ చేశారు కూడా. ప్రజాప్రతినిధులతో జడ్జిలతో , న్యాయవాదులతో, పోలీసులతో, క్లైంట్లతో స్నేహితులతో సన్ని హితులతో, గ్రామ, మండల ప్రజలతో వారి క్లైంట్లతో కలవిడిగా ఉంటు న్యాయం అందిస్తు గుండెపోటుకు గురైన సంఘటన చోటుచేసుకోవడం అత్యంత బాధాకరం. శ్యాంసుందర్ శంకరపట్నం మండలం పివి జిల్లా సాధన సమితి నాయకుడిగా, తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో ప్రజాసంఘాల నాయకుడిగా ఏనలేని సేవలందించారు. పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ సమాజ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడేవాడు. ఆయన ఆకస్మిక మృతితో న్యాయస్థానం, సమాజం వారి కుటుంబం కూడ ఈరోజు ఆయన్ని కోల్పోయింది. ఆయన మృతి వార్త సోషల్ మీడియా ద్వారా వ్యాపించడంతో హుజురాబాద్ బార్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాత్రికేయులు మీడియా ప్రతినిధులు వివిధ ప్రాంతాల ప్రజా ప్రతినిధులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆయన అమృతదేహాన్ని సందర్శించి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



## జవహర్ నరర్ లో అబడ్కర్ నగర్ లో భోనలబండుగా

## సందర్భంగా అందరూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

ఈసందర్భంగా 5 వ దివేసిన్ కార్పొరేటర్ అబ్బగొని రాజ్కుమార్ గౌడ్ మరియు కాలనీ ప్రెసిడెంట్ అబ్బాగోని మహేష్ గౌడ్ మరియు ఆ శ్రీనివాస్ గౌడ్ వారి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు...మరియు కె మల్లేష్ ఈ కార్యక్రమం చెయ్యడం జరిగింది.. కాలనీవాసులు..కె మల్లేష్ గ్ సత్యనారాయణ . డి దామోదర్ చిరంజీవి ఆ సాయి బ్రమ్మయ పాల్గొన్నారు..

## ఇది కాగ్ తేల్చిన నిప్పు లాంటి అప్పు నిజం



జనసముద్రం వీపనగండ్ల ఆగస్టు 4అసెంబ్లీలో మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడిన మాటలను, కాగ్ నివేదికలో తేలిన విషయాలను బేరీజు వేసుకుని తెలంగాణ సమాజం ఆలోచన చేయాల్సిన అంశం ఇది. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పదేళ్ల పాలనలో అప్పుల కుప్పగా మారిందని, గడచిన ఎనిమిది నెలల్లో 40 వేల కోట్లు అప్పులు, మిత్తి చెల్లించామని అసెంబ్లీ వేదికగా వాస్తవాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెల్లడిస్తే, హరీష్ రావు గారు తెగ గింజుకున్నారు, అదంతా అబద్ధమన్నట్టు, ఆర్థిక నిర్వహణలో తమ ప్రభుత్వం అద్భుతంగా చేసిందన్నట్టు మాట్లాడారు, నిజమేమిటో కాగ్ తేల్చి చెప్పింది అన్ని వీపనగండ్ల మండల పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీజ్జ జగదీశ్ అన్నారు, వచ్చే పదేళ్లలో 3లక్షల కోట్ల అప్పులు కట్టాల్సి ఉందని తేల్చింది, ఒక వేళ కొత్తగా అప్పు తెచ్చుకుంటే అందులో రూపాయికి 78 పైసలు పాత అప్పు కట్టడానికే పోతుందని కూడా చెప్పింది. జీఎస్టీ స్కాం గురించి కూడా చెప్పింది. ఇవి రాజకీయ లెక్కలు కాదు రాజ్యాంగ బద్ధ సంస్థ తేల్చిన వాస్తవాలే అన్ని జగదీశ్ అన్నారు.



## ఫ్రెండ్షిప్ డే సందర్భంగా వనభోజన కార్యక్రమం.

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ ఆగష్టు 4:

ఫ్రెండ్షిప్ డే సందర్భంగా హుస్నాబాద్ మండలం మహసముద్రంగండి లో బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్.

# స్నేహితుల దినోత్సవం చరిత్ర.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 4ఫ్రెండ్షిప్ డే చరిత్ర 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది మరియు దాని మూలాన్ని యునైటెడ్ స్టేట్స్లో కనిపిస్తాయి. ఈ హృదయపూర్వక వేడుకను స్థాపించిన ఘనత హాల్మార్క్ కార్డ్ల వ్యవస్థాపకుడు జాయిస్ హాల్ మరియు పరాగ్వే మనస్తత్వవేత్త మరియు విద్యావేత్త అయిన డాక్టర్ ఆర్టెమియో బ్రాచోకు చెందుతుంది.హాల్మార్క్ కార్డ్స్ ఇనిషియేటివ్: ఫ్రెండ్షిప్ డే భావనను 1930లో మొదటిసారిగా జాయిస్ హాల్ ప్రతిపాదించారు. వ్యక్తుల మధ్య స్నేహం యొక్క ప్రత్యేక బంధాన్ని గుర్తించడానికి మరియు జరుపుకోవడానికి అంకితమైన రోజు ఉండాలని అతను నమ్మాడు. అయితే, ఆ సమయంలో ఈ ఆలోచన పెద్దగా ప్రజాదరణ పొందలేదు మరియు ఈ సంఘటన అధికారికంగా గుర్తించబడలేదు.పరాగ్వేలో ఫ్రెండ్షిప్ డే: 1958లో పరాగ్వేకి చెందిన సైకాలజీ ప్రొఫెసర్ అయిన డా. ఆర్టెమియో బ్రాచో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఆలోచనను ప్రతిపాదించినప్పుడు ఫ్రెండ్షిప్ దేని జరుపుకునే భావన గణనీయంగా పెరిగింది. విభిన్న సంస్కృతులు మరియు నేపథ్యాల వ్యక్తుల మధ్య స్నేహం కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అని. ప్రపంచంలో శాంతి మరియు సామరస్యాన్ని పెంపొందించడానికి. దేశాల మధ్య అంతరాలను తగ్గించడానికి మరియు ప్రజలను దగ్గరికి తీసుకురావడానికి ఒక సాధనంగా స్నేహం ఉపయోగపడుతుంది అని నమ్మాడు.వేర్వేరు తేదీలు వేడుకలు: మొదట్లో, వివిధ దేశాలలో వేర్వేరు తేదీల్లో ఫ్రెండ్షిప్ డే జరుపుకుంటారు. ఉదాహరణకు, యునైటెడ్ స్టేట్స్లో, ఇది ఆగస్టు మొదటి ఆదివారం నాడు గమనించబడింది. భారతదేశంలో, ఇది ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకుంటారు.ఐక్యరాజ్యసమితి అధికారిక గుర్తింపు: ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 27, 2011న అంతర్జాతీయ స్నేహితుల



దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించింది. యు యెన్ జనరల్ అసెంబ్లీ జూలై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది, ప్రజల మధ్య శాంతి, సామరస్యం మరియు అవగాహనను పెంపొందించడంలో స్నేహం పాత్రను నొక్కి చెప్పింది. మరియు దేశాలు. యూఎస్ భారతదేశం వంటి కొన్ని దేశాలు ఆగస్టు మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటారు.అప్పటి నుండి, ఫ్రెండ్షిప్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రసిద్ధ వేడుకగా మారింది, ప్రజలు తమ స్నేహితుల పట్ల తమ ప్రేమను మరియు ప్రశంసలను తెలియజేయడానికి బహుమతులు, కార్డ్లు మరియు సందేశాలను ఇచ్చిపుచ్చు కుంటారు. మనకున్న అమూల్యమైన బాంధవ్యాలను ఆదరించే రోజు మరియు మనందరినీ కలిపే సాహచర్య స్ఫూర్తిని పటిష్టం చేసుకునే రోజు.స్నేహితుల దినోత్సవం ప్రాముఖ్యతనేటి ఆధునిక ప్రపంచంలో మనతో పాటు మన కష్ట సమయాల్లో పక్కన ఉండే వాడు మన స్నేహితుడుమీ బొద్దుపల్లి ఉపేంద్రం.మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్

### జన్నారం పోలీస్ స్టేషన్

### కిష్టపూర్ గ్రామం లో పోలీస్ నైట్ హాల్ట్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 4మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణ ప్రజలకు మీ రక్షణ, భద్రత గురించి ఎల్లప్పుడూ అందుబాటులో, చట్టపరిధిలో మీ సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీకోసం ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తూ, అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., గారు రూపొందించడం జరిగింది. దానిలో భాగంగా ఈ రోజు జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండం పోలీస్ కమిషనర ఎం శ్రీనివాసులు,ఐపిఎస్., (ఐజి) మరియు డిసిపి ఏ . భాస్కర్ ఆదేశాలు మేరకు మంచిర్యాల సబ్ డివిజన్ ఎసిపి ప్రకాష్ , లక్షెట్టిపేట్ సీఐ అల్లం నరేందర్ ,పర్యవేక్షణ లో జన్నారం ఎస్ఐ రాజవర్ధన్,పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం రాత్రి కిష్టాపూర్ గ్రామంలో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ రాజ వర్ధన్ గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావం తో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.యువతను ఉద్దేశిస్తూ



గంజాయి , ఇతర అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా యవత అసాంఘిక కార్యకలా పాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకత వివరించారు. గ్రామాల్లోకి ఎవరైనా అనుమా నాస్పద వ్యక్తులు వస్తే వెంటనే ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలు పాల్గొన్నారు



### బిరవెల్లి హేమలత కారి పార్థివదేహానికి

### పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 4 కేసముద్రం మండల కేంద్రంలోనీ కోరుకొండ పెల్లి గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ కి చెందిన బిరవెల్లి హేమలత మరణించగా వారి యొక్క పార్థివదేహానికి పూలమాల వేసే ఘన నివాళులు అర్పించిన లిమహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్అనంతరం వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మండల అధ్యక్షులు డిసిసి ఉపాధ్యక్షులు మండల సీనియర్ నాయకులు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ విభాగాల కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో

## పని చేసిన ఆయుర్వేద డాక్టర్ బదిలీ



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 4

మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆయుర్వేద డాక్టర్ నారాయణ నిజాంబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలో భాగంగా ఆయనను ప్రభుత్వం నిజాంబాద్ హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేసింది. డాక్టర్ నారాయణ రిలీవ్ అయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మాట్లాడుతూ మంచి వైద్య సేవలు అందించేందుకు కృషి చేశానని అన్నారు .తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



### సలీం గారి మృతి పార్టీకి తీరని లోటు:

### మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) ఆగస్టు 4ఉట్నూర్ : కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సలీం గారు ఈరోజు ఉదయం కరెంటు షాక్ తో మృతి చెందటం అత్యంత బాధాకరమైన విషయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు.దగ్గరుండి వారి భౌతిక కాయానికి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సలీం గారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.ఆయన స్వయం కృషితో ఎదిగి సమాజంలో మంచి గుర్తింపు పొందారన్నారు.ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడానికి తనతో కలసి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు.ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ...మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.



### శ్రీశైలం నిర్వాసితులు ఎమ్మెల్యే మెగా రెడ్డిని కలిసి తమ 40

### సంవత్సరాల గోడును వెళ్ళబోసుకొన్న శ్రీశైలం నిర్వాసితులు

జనసముద్రం పెబ్బేరు టౌన్ జూలై 05

శ్రీశైలం ముంపు బాధితులు ఈరోజు మూడు తాలూకాలో నుండి భారీగా బాధితులు హాజరు కావడం జరిగినది పెబ్బేర్ లో ఈరోజు మన ఎమ్మెల్యే మెగా రెడ్డి గారిని బాధితులు కలవడం జరిగినది. సారు మాట్లాడుతూ జీవో 98 బాధ్యతల సమస్యపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సార్ గారు మరియు నేను మన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది సారు కూడా సానుకూలంగా స్పందించినాడు. తొందరలోనే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సార్ గారిని కలిసి మరియు జూపల్లి కృష్ణారావు సార్ ని కలిసి ముఖ్యమంత్రి దగ్గరికి శ్రీశైలం నిర్వాసితుల సమస్యను తీసుకువెళ్తాను మీకు ఉద్యోగాలు వచ్చేవరకు 98 %+శీ%, బాధితులను మిమ్ములను మీ ఫైల్ ను విడిచిపెట్టను ఈ రెండు మూడు రోజుల్లోనే మళ్లీ మాట్లాడుతాను అని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి శ్రీశైలం బాధితులకు హామీ ఇచ్చినాడు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితులు ఒక వాట్సాప్ మెసేజ్ కి భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఇదే క్రమశిక్షణతో ఉండాలని నిర్వాసితులను కోరారు



### శ్యామ్ సుందర్ మృతి పట్ల సంతాపాన్ని

### వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్//హుజూరాబాద్//సీనియర్ జర్నలిస్టు, న్యాయవాది బాణాల శ్యామ్ సుందర్ ఆదివారం రోజున గుండెపోటుతో హుజురాబాద్ లోని తన నివాసంలో అకాల మరణం చెందడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజరాబాద్ లో శ్యాంసుందర్ పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ్ సుందర్ అకాల మరణం సమాజానికి తీరని లోటన్నారు. శ్యాంసుందర్ వివిధ పత్రికలలో పనిచేసి , అడ్వకేటుగా కూడా రాణించారని , నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పరితపించే ఆయన మన మధ్యలో లేకపోవడం విచారకరమన్నారు. శ్యాంసుందర్ కుటుంబానికి బిజెపి జిల్లా శాఖ పక్షాన ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు చెప్పారు.కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొమురయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, ఎస్సి మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య, సుదగోని శ్రీనివాస్ గౌడ్, కొలిపాక వెంకటేష్ ,ఛత్తర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## మా 10 th క్లాస్ ఫ్రెండ్స్

జనసముద్రం న్యూస్ సిద్దిపేట (బాబు) ఆగస్టు 4
స్నేహాన్నికన్న మిన్న లోకనలేదురా...కడదాకా నిన్నువిడిపోలేదురా
fredship day సందర్భంగా ఇవేమా శుభాకాంక్షలు all my ఫ్రెండ్స్



## మధిర అంబేద్కర్ సర్కిల్ నందు , మంద కృష్ణ మాదిగ గారికి పాలాభిషేకం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 04, ఈరోజు మధిర పట్టణంలో గల అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్టాచ్ సాక్షిగా ,ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి ఫోటోకి పాలాభిషేకం జరిగింది ,ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో ఇచ్చిన తీర్పుకు కృతజ్ఞతలు తెలుపుతూ మరియు కృష్ణ మాదిగ గారు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే యొక్క ఒక ఏ బి సి డి వర్కరణ ,ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ పెద్దలు టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ గారు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బెళ్లపాటి నగేష్ గారు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ గారు ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ గారు ,టిఆర్ఎస్ నాయకులు కోట లోకేష్ గారు కాంగ్రెస్ నాయకులు బొబ్బలపాటి బాబురావు గారు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ గారు ,టిఆర్ఎస్ నాయకులు గద్దర్ శ్రీనివాస్ రావు గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్ల రత్నబాబు గారు ,ఎంఎస్ఎఫ్ నాయకులు శ్యామ్ గారు ,ఎమ్మార్పిఎస్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మేకల వరయ్య గారు, తదితరులు పాల్గొన్నారు



## చెంగిచెర్ల బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-చెంగిచెర్లలో బోడుప్పల్ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్ ఆహ్వానం మేరకు బోనాల పండుగలో పాల్గోని అమ్మ వారిని దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బాల్యమిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న బాల్యమిత్రులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 4

నేడు ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నాటి కంకర బోర్డ్ ఎల్బి స్కూల్ ల బాల్యమిత్రులు అందరూ కలిసి నేడు ఘనంగా స్నేహితుల రోజు దినోత్సవం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొని పాత స్మృతులు నెమరు వేసుకొని స్నేహానికి వెల కట్టలేమని ప్రపంచంలో అన్నింటికన్నా స్నేహం గొప్పదని మాట్లాడుకున్నారు. మంచి స్నేహితుడు ఉంటే కష్టాలు అన్ని మర్చిపోతామని ఒకరినొకరు తమ కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులందరికీ ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు... ఏంటిది ఈ స్నేహితుల దినోత్సవ కార్యక్రమంలో బి అజయ్ సారధి రెడ్డి, చిట్యాల జనార్ధన్, మాడిశెట్టి సూర్య ప్రకాష్, ఆకుల కిషోర్, ఎండి ఆజాం ఎం శ్రీనివాస్, ఇష్తకార్,, పెండ్యాల రఘునాథ్, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, రవీందర్ ఉన్నారు

## దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి ఆత్మజ్ఞానమే అసలైన సిరి ఇంటింటా భగవద్గీత ప్రచారం





భీమదేవరపల్లి ఎల్కతుర్తి ఆగస్టు 4 జన సముద్రం న్యూస్ భీమ్దేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి హుజురాబాద్ శాఖ ఆధ్వర్యం లో త్రైత సిద్ధాంత ధర్మ ప్రచారం ఇంటింటికి గ్రంథ ప్రచారం నిర్వహించారు త్రిమత ఏకైక గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా 100 కు పైగా గ్రంథాలు రచించి ఆత్మజ్ఞానాన్ని బహిర్గతం చేశాడన్నారు ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలను విప్పి చెప్పి మోక్షమార్గం గురించి బోధించాడన్నారు మనమంతా పెద్దలు చెప్పిన సామెతలు పొడుపు కథలను నిత్య జీవితంలో ఉపయోగిస్తుంటాము వాటికి మనం తెలిపిన అర్థం చెప్పుకుంటాము కానీ వాటి వెనక ఉన్న అసలైన భావాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు బహిర్గతం చేశాడన్నారు మనమంతా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను వాడుతుంటాము ఈ సామెతకు మనకు తెలిసిన అర్థమేమంటే ఏ అవకాశము వదిలిపెట్ట కుండా వీలైనంత ప్రపంచదనము కరెన్సీ బంగారం స్థిరాస్తులు సంపాదించు కోమనేలా భావిస్తుంటాము అది సరైన అర్థం కాదని దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని అంటే శరీరంలో ఆత్మ (దీపం) ఉన్నప్పుడే దేవుడి జ్ఞానం తెలుసుకొని దేవదేవుడైన పరమాత్మ లోనికి ఐక్యం అయ్యేలా ప్రయత్నం చేయడమని అసలైన అర్థాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించడం జరిగింది సృష్టిలోనీ జీవరాశుల్లో మానవజన్మ ఉన్నతమైనది అన్నారు మానవజన్మ లభించినప్పుడు కాలాన్ని వృధా చేయకుండా దేవుడి జ్ఞానం తెలుసుకునేందుకు శ్రద్ధ చూపాలన్నారు తరువాత జన్మ మానవజన్మ లభిస్తుందన్న నమ్మకం లేదన్నారు ఒకవేళ మానవజన్మ లభించిన దేవుడి జ్ఞానం తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పలేమన్నారు బాల్యము యవ్వనము కౌమారం వృద్ధాప్యము అనే నాలుగు దశలుగా మానవ జన్మ ఉంటుందన్నారు బాల్యంలో బుద్ధి వికాసం లేకపోవడం వృద్ధాప్యంలో మనసు బలహీన పడడం వలన దేవుడి జ్ఞానము తెలుసుకునే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు ఆయా కారణాల వల్ల కాలాన్ని వృధా చేయకుండా దీపం (శరీరంలో ఆత్మ చైతన్యం) ఉండగానే దేవుడి జ్ఞానం తెలుసుకోవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి సభ్యులు సతీష్ చారి గోపికృష్ణ వంశీకృష్ణ తిరుపతి రామస్వామి రాహుల్ సిద్ధార్థ్ నక్షత్ర కుమారస్వామి రాంబాబు నరేష్ నాగసాయి శ్రీదేవి జ్యోతి సరిత చంద్రమ్మ పద్మ ప్రియాంక దివ్య అద్వితీయ శకుంతల కవిత రాధిక దైవ జ్ఞానం ప్రచారంలో పాల్గొన్నారు

## జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గం సమావేశం

జన సముద్రంజిల్లా ప్రతినిధి ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం సుమంగల్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు తినందాస్ ధనుంజయ గారి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఎట్టి సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పద్మశాలి చేనేత వర్కర్లపై ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి మొండి వైఖరికి నిరసనగా అందరం కలిసికట్టుగా పని చేయవలసిన అవసరముందని పిలుపునిచ్చారు అలాగే రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మన పద్మశాలి రాష్ట్ర అధ్యక్షుడు పోటీ చేస్తున్నటువంటి వలకాటి రాజ్ కుమార్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిన అవసరం మన భుజస్కందాల పైన ఉందని పిలుపునిచ్చారు అలాగే వారి బలపరచినటువంటి మగ్గం గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మనము గెలిపించవలసిందిగా మన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కుల బాంధవులందరినీ పేరుపేరునా వేడుకుంటూ మీ అమూల్యమైన ఓటు వేయవలసిందిగా పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి వీర మోహన్ గారు వారు చేనేత ఐక్య రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నటువంటి నేను ఈ జిల్లాకు టైం ఇవ్వలేనందున నేను నా యొక్క ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లాలో చురుకుగా పనిచేస్తున్నటువంటి భువనగిరి పట్టణానికి చెందినటువంటి ఎలిమినేట్ కుమారుని మరియు ఆలేరుకు చెందినటువంటి మాజీ అధ్యక్షులు బింగి నరసింహ గారిని మరొక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ ఈరోజు కార్యవర్గ సమావేశంలో ఇద్దరినీ నియమించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అందరూ వారి ఏకగ్రీవానికి అర్షద్వానాలు వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో కూడా నేను ఎవరిని కించపరిచే విధంగా మాట్లాడటం లేదని ఎవరు వచ్చిన అందర్నీ జిల్లా కార్యవర్గంలోకి తీసుకొని పనిచేసుకునే వ్యక్తులకు పదవులు ఇవ్వటానికి నేను సిద్ధంగా ఉన్నానని తిరందాస్ ధనంజయ గారు చెప్పారు నేను ఏ ఒక్క వర్గానికి పనిచేయడం లేదు జిల్లా మొత్తం పద్మశాలి ఐక్యత కోసం పని చేస్తానని ఎవరి మనోభావాలను దెబ్బతీసే విధంగా పనిచేయని ఆ మార్కండేయ స్వామి సాక్షిగా



ఎన్నోసార్లు సభ ముఖంగా తెలియజేయడం జరిగినది అలాగే ఇన్ని రోజుల నుండి నా వెన్నంటే ఉండి ప్రధాన కార్యదర్శి పదవికి వచ్చినటువంటి వీర మోహన్ గారిని వారికి యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను . వీర మోహన్ మాట్లాడుతూ నన్ను ఎంతో ఆప్యాయతగా యాదాద్రి జిల్లా పద్మశాలి కుల బాంధవులందరూ కూడా ఆ వెన్నంటే ఉండి నేను చెప్పిన విధంగా నడుచుకున్నటువంటి కుల బాంధవులందరి కూడా నా యొక్క నమస్కారాలు తెలియజేసుకుంటూ రానున్న రోజుల్లో కూడా యాదాద్రి జిల్లా పద్మశాలి కుల బాంధవులు ఎప్పుడు పిలిచినా కూడా మీ వెన్నంటే ఉంటూ నా యొక్క సలహాలు సూచనలు ఇస్తానని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అని చాలా బాధపడ్డారు ఇట్టి కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు ఆలేరు పట్టణంలో చెందినటువంటి కార్యవర్గ సభ్యులు జిల్లా మహిళా విభాగం చెందినటువంటి సిద్దుల పద్మ మహిళా మణులు జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్ అర్బన్ కాలనీ సేవా సంఘం అధ్యక్షులు అమృత ఆంజనేయులు భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్ ప్రముఖ కుల పెద్దలందరూ జిల్లా పెద్దలందరూ ఇట్టి కార్యక్రమంలో విజయవంతం చేసినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున జిల్లా అధ్యక్షులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .

## గ్రామదేవతల గుళ్ళు సర్కారే నిర్మించాలి

### సీసీ పల్లెలో ఘనంగా పోచమ్మ బోనాలు

### న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్

జనసముద్రం న్యూస్ కోహెడ, ఆగస్టు 4: (కోహెడ ప్రసాదరావు) గ్రామీణ ఆరాధ్య దేవతలైనగ్రామ దేవతల కు ప్రభుత్వమే దేవాలయాలు నిర్మించి, దుప దీప నైవేద్యంక్రింద నిర్వహణ బాధ్యత తీసుకోవాలి అని న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లోని చెంచల్ చెరువు పల్లి గ్రామం (సీసీ పల్లి) లో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి కి బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు అలంకృత బోనములను తలపై ఉంచుకొని పలువురు పూనకంతో నృత్యం చేస్తూ, డప్పు చప్పులతో ఊరేగింపుగా గ్రామంలోని పోచమ్మ ఆలయానికి చేరారు. భక్తిశ్రద్ధలతో తమ ఇంట్లో తయారు చేసుకుని వచ్చిన పులగం వంటలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నివేదన సమర్పించారు. తమ గ్రామాన్ని, తమను పిల్లాపాపల్ని చల్లగా చూడాలని ప్రార్థిస్తూ, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక పరమైన పండుగ వాతావరణం నెలకొన్నది. వర్షాకాల ప్రారంభంలో అంటూ వ్యాధులు రాకుండా, గ్రామంలో



ఎలాంటి దుష్టశక్తులు ప్రవేశించకుండా ఉండేందుకుగాను గ్రామ దేవత అయిన పోచమ్మ దేవత కాపాడాలని కోరుతూ, ప్రతి సంవత్సరము గ్రామదేవతలను పూజించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ బోనాల కార్యక్రమాన్ని పవిత్ర ఆషాడమాసంలో గ్రామీణులు ఆచరిస్తూ ఉంటారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది కిరణ్ కుమార్ అన్నారు. ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవత పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మాదిగ సంఘం నాయకులు జేరిపోతుల వెంకటేష్. బోయిని బాలయ్య, జేరిపోతుల మల్లేష్, గుండెల్లీ రాజేష్, గుండెల్లి సంతోష్, చెప్యాల రవి,శ్రీనివాస్, రాజు, సంపత్,జేరిపోతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఐలయ్య

జన సముద్రంయాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రతినిధిః



యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ,, బీర్ల ఐలయ్య కార్యాలయంలో మోటకొండూరు మండలంలోని పలు గ్రామాల 49 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతులమీదుగామోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మోటకొండూరు మండల పలు గ్రామాల లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ ఖాన్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు హిందుస్థాన్ కార్మికుల ఆశాజ్యోతి మహమ్మద్ చాంద్ ఖాన్ జన్మదిన వేడుకలు భువనగిరిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు అల్వలింగారెడ్డి,సామ ఇంద్రసేనారెడ్డి,సురకంటి లింగారెడ్డి,వడకల కుమార్ గౌడ్,బత్తిని రాజుగౌడ్,అంబెపు మధు,కాసుల మహేందర్ గౌడ్,కోరే మహేష్,ఎరసాని లింగస్వామి,గణేష్ రవి నాయక్,మల్లేష్,రాజు,రాము మరియు హిందుస్థాన్ కార్మికులు పాల్గొన్నారు.



## ఆస్పత్రిలో అన్న ప్రసాదం పంపిణీ

సముద్రం జిల్లా ప్రతినిధిఃఅమావాస్య సందర్భంగా ఈరోజు భువనగిరి ఇంటర్నేషనల్ వైన్ షాప్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్న ప్రసాద పంపిణీ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలంగాణ అధ్యక్షులు మాజి పర్యాటకశాఖ చైర్మన్ తెలంగాణ, శ్రీ పబ్బ చంద్రశేఖర్ గుప్తా తెలంగాణ కార్యదర్శి, కుడి ప్యాక నారాయణ తెలంగాణ కోశాధికారి ,ఉన్నత పదవుల వారు హాజరయ్యారుఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సరాపు సంతోష్ , వన్ ఇచ్చే కమిటీ అధ్యక్షులు కుక్కుటకు చంద్రశేఖర్ గుప్తా . భువనగిరి పట్టణ అధ్యక్షులు చీకటిమల రాములు గుప్తా కోశాధికారి జంగాల హనుమంతరావు సభ్యులు అర్థం నవీన్, భిజ్యాల శ్రీనివాస్, ఆగిరి అవినాష్, తడక మురళి, ఈ కార్యక్రమానికి అన్నదాత గా వ్యవహరించినటువంటి కోకల సందీప్ గారు, మంచుకొండ వినోద్, పడకండి సందీప్, ఎడవల్లి విశ్వనాథ్, రావుల శ్రీధర్, మంచి కంటి రవి, కుక్కుటపు మనికంట కుక్కుటపు ఉమామహేశ్వర్, భువనగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అరూరు రవికాంత్ బచ్చు రంగ లక్ష్మణ్ మంచిగంటి హరిబాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు.




## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

జన సముద్రం జిల్లా ప్రతినిధిః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య భువనగిరి మండలం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారిని సంప్రదాయం ప్రకారం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అర్చకులతో ఘన స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు.స్వామి వారి చిత్రపటం లడ్డు ప్రసాదం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అందజేశారు.ఆ తర్వాత ఆంజనేయ స్వామి వారిని,జలనారాయన స్వామివారిని,కళ్యాణ మండపాన్ని, సందర్శించారు.తిరుపతి తరహా లో భువనగిరి స్వర్ణ గిరి ఆలయంలో ఆధ్యాత్మికం ఉట్టిపడేలా ఉందన్నారు.





## రాయరావుపేట్ బోనాల ఉత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్లని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,సీనియర్ నాయకులు కలకొండ జయప్రకాష్,బొర్ర గండయ్య, బాలయ్య, గంగాదారి శంకరయ్య, సాదిక్ ఆలీ,పాలకూర జంగయ్య గౌడ్,ఉడత నవీన్ కుమార్, రంగోల్ల వంశీ ముదిరాజ్,సతీష్ ముదిరాజ్,సాయి ముదిరాజ్,చినాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

–టిజేయూ జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆదివారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానుర్ బాబా మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి జిల్లాలో పూర్తి స్థాయిలో పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.వెంటనే ఆయా శాసనసభ్యులు,ప్రభుత్వ అధికారులు,సమస్యను తక్షణమే స్పందించి, నివాస యోగ్యకరమైన స్థలాలను కేటాయించి పట్టాలను పంపిణి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని జర్నలిస్టులకు కూడా మొదటి విడతలో వర్తింప చేసే విధంగా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.ఖాజా ఫసి యుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిన , జిల్లా కార్యవర్గ సభ్యులకు గట్టికొప్పుల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వేలేరుపాడు మండలాల్లో ముంపు ప్రాంతాల్లో దోమల తెరల పంపిణీ

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఆగస్టు 04,

ఏలూరు జిల్లా, పోలవరం నియోజవర్గం , కుక్కునూరు వెలేరుపాడు మండలాల్లో

మొన్న జరిగిన అకాల వర్షాలు కారణంగా ముంపుకు గురైన గ్రామస్తులు కొరకు బుట్టాయిగూడెం మండల జనసేన నాయకులు పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు గారిని కలిసి ముంపు ప్రజల రక్షణకై 250 దోమ తెరలను ఎమ్మెల్యే గారికి, వారి ఇంటి వద్ద అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ శివగంగాభవాని, జనసేన నాయకులు రవి వర్మ , ఫణి , రవీంద్ర, శ్రీకాంత్ , శివాజీ, పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా ఆటలు కట్టించిన ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఆగస్టు 4

ఫిర్యాదిజిదొండపాటి పణి కుమార్ తండ్రి భాస్కరరావు 29 సంవత్సరాలు నాయి బ్రాహ్మణ అను అతను ఇచ్చిన సమాచారం మేరకు ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 241/2024 అండర్ సెక్షన్ 179,180, 182, 318(1) %తీ/ష 3(5) దీచీ% కేసును దర్యాప్తు చేసి సదరు కేసులో ముద్దాయిలు అయిన మారుమూడి మధుసూదనరావు తండ్రి బాల సుందరం మల్లాయిగూడెం చింతలపూడి బిరెల్లి రాంబాబు తండ్రి బుచ్చిబాబు కారు డ్రైవర్, గప్పలవారి గూడెంకేసు యొక్క వివరాలు ఫిర్యాది ఏలూరు 108 అంబులెన్స్ లో టెక్నీషియన్ గా నాలుగు సంవత్సరాలు నుండి పనిచేస్తున్నట్లు ది 28 7 20 24 నాడు సెల్ ఫోన్ నెంబర్ 8466950693 నుండి ఒక వ్యక్తి ఫోన్ చేసి వారి వద్ద సుమారు 44 లక్షల రూపాయల భారీ అమౌంట్ ఉన్నట్లు మీరు నాకు 10 లక్షల రూపాయలు ఇస్తే 44 మీకు ఇస్తానని ఆశ చూపించినట్లు అంతగా ఫిర్యాదు అంత డబ్బులు లేవని చెప్పగా ఎంత కొంత అడ్వాన్స్ ఇవ్వమని ఫిర్యాదుకి చెప్పగా ఫిర్యాదినీ మూడు లక్షల రూపాయలను అడ్వాన్సుగా ఇవ్వమనట్లు, ది 30.07 2024వ తేదీ నాడు ఫిర్యాది మూడు లక్షల రూపాయలను ఇచ్చినట్లు మరియు మిగతా డబ్బులు కూడా రెడీ చేసుకోమని చెప్పిన విషయంపై ఫిర్యాదు తన యొక్క స్నేహితులకు ఇలాంటి ఈ విషయాన్ని తెలియచేయగా వారు ఇలాంటివి నమ్మకు వాళ్లు నిన్ను మోసం చేస్తున్నారని చెప్పిన దానిపై సదరు వ్యక్తులు ఈరోజు అనగా 03.08.2024 వ తేదీనాడు మధ్యాహ్నం 3 గంటలకు మిగతా డబ్బులు తీసుకుని వస్తున్నానని వారిని కొత్త బస్టాండ్ వెనకాల రైల్వే ప్యాకెట్ దగ్గర తీసుకు రమ్మన్నారు అంతట నేను వారి చేతిలో



మోసపోతున్న విషయాన్ని గ్రహించి ఏలూరు త్రీ టౌన్ పోలీస్ వారికి సమాచారం అందించగా వారు ముద్దాయిలను అదుపులోనికి తీసుకున్నారు. ఈ కేసులో 94 కట్టలు 47 లక్షల రూపాయలు కట్టకి 100 చొప్పున 500 రూపాయల నకిలీ కరెన్సును స్వాధీనం చేసుకున్నట్లు ముద్దాయిలు వద్ద నుండి ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఫిర్యాదు అందుకున్న వెంటనే ఈ కేసులో దర్యాప్తును పూర్తి చేసి ముద్దాయిల అరెస్టు చేసి ముద్దాయి ల అరెస్టు లో ప్రతిభ కనబరిచిన ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కాగిత శ్రీనివాసరావు , ఏలూరు ఇన్స్పెక్టర్ సిహెచ్ మురలీకృష్ణ , మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు

# ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్... మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు


## మిత్రుడు సిద్దార్థ జ్ఞాపకార్థం, టైలరింగ్ 100 వ బ్యాచ్ శిక్షణ ప్రారంభం.. మగ్గం కిట్లు పంపిణీ.




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 4 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణమునందు స్థానిక గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్నేహితులరోజు సందర్బంగా మిత్రుడు సిద్దార్థ జ్ఞాపకార్థం ఉచితంగా టైలరింగ్ 100 వ బ్యాచ్ మరియు మగ్గం వర్క్ శిక్షణా కార్యక్రమాన్ని రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాజీ ఎం.ఎల్.సి. బత్యాల చెంగల్రాయుడు ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ మిత్రుడు జ్ఞాపకార్థం సంవత్సరాలుగా సేవకార్యక్రమాలు నిర్వహిస్తూ వేల మంది మహిళలకు టైలరింగ్ నందు ఉచిత శిక్షణ ఇచ్చిన పార్థసారధి అభినందనీయులన్నారు. నియోజకవర్గంలో మహిళల ఆర్థికాభివృద్ధి కి నిరంతర కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. మాజీ ఎం.ఎల్.సి.బత్యాల చెంగల్రాయుడు మాట్లాడుతూ దేవుడు మానవ జన్మ సృష్టిస్తే ఆ మనిషిని దర్జాగా కనపడేలా చేసేది దర్జీ అన్నారు. చీర వెయ్యి రూపాయలు అయితే ఆ చీరకు మోడల్ జాకెట్ కుట్టించుకోవాలంటే ఐదువేల రూపాయలు అవుతుందన్నారు. ఇంత డిమాండ్ ఉన్న టైలరింగ్ మగ్గం వర్క్ శిక్షణ వినియోగించుకుని ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. వార్డు మెంబర్ నార్జాల హేమారాజ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి నా కళ్ళ ముందర పెరిగిన పార్థసారధి 99 బ్యాచులకు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసి స్నేహితులరోజు సందర్బంగా ఈ రోజు 100 వ బ్యాచ్ చెయ్యడం సంతోషదాయకమన్నారు పార్థసారధికి నా పూర్తి సహకారం అందిస్తామన్నారు.ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి మాట్లాడుతూ కొద్దిమందితో ప్రారంభమైన టైలరింగ్ శిక్షణా కార్యక్రమం 2830 మంది పూర్తయ్యి నేడు 100 వ బ్యాచ్ ప్రారంభిస్తున్నామని పెద్దలు దాతలు ముందుకు వచ్చి శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మెషిన్ లు ఇవ్వాలని కోరారు. అనంతరం మగ్గం వర్క్ కిట్లను మహిళలకు అందజేశారు. శాలువా మేమేంటోలతో అతిధులను సత్కరించారు. స్నేహితులరోజు సందర్బంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ పోతురాజు నవీన్ ట్రైనర్లు భావన, పాలెంకోట పద్మావతి , పవిత్ర, హారిక మహిళలు పాల్గొన్నారు.

# విడదీయరాని బంధం... స్నేహ బంధం

## స్నేహమేరా జీవితం..! స్నేహమేరా శాశ్వతం













అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 4 జనసముద్రం న్యూస్ స్నేహంః ఓ మధురమైన అనుభూతి. దీనికి వయసుతో నిమిత్తం లేదు. ఆటపాటలాడే బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరిలో స్నేహ భావం ఉంటుంది. అటువంటి స్నేహాని అనుభవిస్తేనే తెలుస్తుంది. సృష్టిలో నా అనేవారు, బంధువులు లేని వారైన ఉంటారేమో గాని స్నేహితులు లేని వారుండరు. ఇంట్లో చెప్పలేని సమస్యలు, బాధలు సైతం వీరితో ఎటువంటి దాపరికం లేకుండా చెప్పుకొని ఓదార్పు పొందుతాం. అదే స్నేహం. స్నేహంః ప్రకృతి వంటిది. అది ఆహ్లాదంతో పాటు ఎంతో హాయినిస్తుంది'. జీవనయానంలో స్నేహం శ్వాస వంటిది'. స్నేహం ఎంతో తియ్యనైంది. అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం. స్నేహితులతో కలిసి ఉంటే కలిగే ఆనందం చెప్పలేనిది.... ప్రవిత్రమైన స్నేహం ఉండాలి. అటువంటి స్నేహంలో ఎంతో ఆనందం ఉంటుంది.... స్నేహం ఓ మధురం..! స్నేహం ఓ వరం..!!స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే...! "అమ్మ" అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం "స్నేహం" . స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మా, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చినా స్నేహితులను మాత్రం మననే ఎంచుకోమన్నాడు. అందుకే మంచి స్నేహాన్ని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుంది. స్నేహితుడి కోపాన్ని.... లోపాన్ని... భరించడమే నిజమైన స్నేహం..స్నేహితులు!ఎదుటి వాడిలోని కోపాన్ని, లోపాన్ని భరించే వాడే నిజమైన స్నేహితుడు అంటారు. స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండాలి. అంటూ దానికి ఒక నిర్దిష్టమైన లెక్కలు, అంచనాలు ఉండవు. మనకు గురువులా బోధించి, దారి చూపి, తప్పు చేసినప్పుడు మందిలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు. మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు ఉండకూడదు.. అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలు ఒకరికొకరు పంచుకుంటారు. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధం స్నేహం. తమకు అవసరమైనప్పుడు కనీసం మాట సాయం చేయడానికైనా ఆప్తమిత్రులు ఉన్నారనే భావం మన కష్టాల తీవ్రతను తగ్గిస్తుంది. వారితో చర్చించి సమస్యకు పరిష్కారం కనుకొవలనే ఆలోచనను కూడా కలిగిస్తుంది.కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం...ప్రతీ రోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం, ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడనే నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని, మనసుకు ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే నిజమైన స్నేహితుడు కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉంటాడు అంటారు. ఒక్కోసారి కుటుంబసభ్యులతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితుల మధ్య జరిగే అతి సాధారణ ప్రక్రియ. ఇక ఈ స్నేహితుల రోజు వెనుక ఉన్న కథ ఏంటో ఒకసారి తెలుసుకుందాం..! 1935వ సంవత్సరం ఆగస్ట్ మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు... ఆ తరువాత రోజైన ఆదివారంనాడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని "ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ డే" గా ప్రకటించింది.స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలతో... మీ ఆత్మీయ మిత్రుడు.. ముప్పాల శంకర్ రాజు... రైతు...( రిపోర్టర్ ??)

## బెయిల్ ఇవ్వండి, షరతులకు కట్టుబడి ఉంటాం : మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి



జనసముద్రంన్యూస్, ఆగష్టు 4, పల్నాడు జిల్లా, మాచర్ల.

తనకు బెయిల్ మంజూరు చేయాలని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టు ను కోరారు. ఈ మేరకు ఆయన దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు సోమవారం విచారించనుంది. పోలీసులు తనను లక్ష్యం గా చేసుకున్నారని పిన్నెల్లి ఆరోపించారు. ఆయన దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్ల ను క్రింది కోర్టు కొట్టివేసింది. జూన్ నెలలో అరెస్టు అయిన పిన్నెల్లి అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో నే ఉన్నారు.



## నిండుకుండలా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్

జనసముద్రంన్యూస్, ఆగష్టు 4, పల్నాడు జిల్లా, నాగార్జునసాగర్.

ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద నీటి తో నాగార్జునసాగర్ నిండు కుండ ను తలపిస్తుంది.మరో రెండు రోజుల్లో ప్రాజెక్టు పూర్తిగా నిండనున్నది. ప్రాజెక్టుపూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగాప్రస్తుత నీటిమట్టం 565 అడుగులు గా కొనసాగుతోంది.పూర్తి స్థాయి నీటి నిల్వ 312 టీఎంసీలు కాగాప్రస్తుత నీటి నిల్వ 244 టీఎంసీలు గా ఉంది. దీంతో కుడి, ఎడమ కాలువలకు సాగు నీరు విడుదల చేశారు.





## తాటి యాకుల గూడెం గ్రామపంచాయతీ లో జనసేన కమిటీలు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఎం మంగరాజు

జనసేన అధ్యక్షులుగా రాయి సుబ్బారావు ఏకగ్రీవం ఏలూరు జిల్లా జీలు గుమల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో ఈరోజు మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆధ్వర్యంలో తాటియాకులగూడెం గ్రామపంచాయతీ జనసేన కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు కార్యకర్తలు జనసేన గ్రామ అధ్యక్షుడిగా రాయి సుబ్బారావుని ఎన్నుకోవడం జరిగింది వైస్ ప్రెసిడెంట్ గా జాల వెంకటేశ్వరరావు సెక్రెటరీగా మేకల మంగరాజు జనసేన పార్టీ తాటియాకుల గూడం పంచాయతీ ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ బలరాం గంధం పద్మారావు ఎన్నికవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి గడ్డమానుగు రవికుమార్ పాల్గొని పంచాయతీలో ఉన్నటువంటి కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీని ఇంకా బలవంతం చేయాలని చెప్పారు ప్రచార కార్యదర్శిగా తగరం కార్తీక్ ని ఎన్నిక చేయిగా సభ్యులుగా అనంతరం మామిళ్ళ శివ తానికొండ వినాయక కుమార్ మామిళ్ళ నాగరాజు వేటూరి బాల శివ రామదాసు పంది శ్రీనివాసరావు జనసేన సీనియర్ నాయకులు జెట్టి రాంబాబు అమృతపల్లి రవి వరి కోటి సుకుమార్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నియోజకవర్గ త్రాగు,సాగు నీటి సమస్యపై మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి వివరించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఆగష్టు 4, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి.

గుంటూరు జిల్లా పరిషత్ లో నిర్వహించిన జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ త్రాగు,సాగునీటి సమస్యపై కేంద్ర సహాయ,గ్రామీణాభివృద్ధి శాఖ, కమ్యూనికేషన్ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి వివరిస్తూ...నాగార్జున సాగర్ మాకు కూతవేటు దూరంలో ఉన్నా మా ప్రాంతానికి అందని ద్రాక్షలా మారింది... గత ప్రభుత్వం హయాంలో మా వెనుకబడిన ప్రాంతానికి వచ్చిన నిధులు మొత్తం పక్కదారి పట్టించారు.జగనన్న ఇళ్ల పేరుతో పెద్దమొత్తంలో భూములు దోచుకున్నారు.. ఇప్పటికైనా పల్నాడు ప్రాంత ప్రజలకు న్యాయం చేసి డవలప్ చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.



## దుర్గి నూతన తహసిల్దార్ ఫణేంద్ర కు అభినందనలు తెలిపిన కంచరగుంట టిడిపి నాయకులు

జనసముద్రంన్యూస్, ఆగష్టు 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి.

దుర్గి మండల ఎంఆర్ఓ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇమ్మనేని ఫణేంద్రకు కంచరగుంట టీడీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించి ఘన స్వాగతం పలికారు. అలాగే దుర్గి మండల ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజల మన్నలను పొందుతూ గొప్ప పేరు పొందాలని తెలిపారు. మాజీ ఎంపీటీసీ కృష్ణ , కంచరగుంట టిడిపి ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కుందుర్తి చెన్నకేశవరావు, దర్శి వెంకటేష్ అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.



## ఇచ్చిన మాట తప్పని కుటుంబం... అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మీ వారి కుటుంబం

### ఎన్నికలో చెప్పిన హామీని నెరవేర్చి...! రుణం తీర్చుకున్న "ముక్కా సాయి వికాస్ రెడ్డి".. ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్

### ఎనో ఏళ్లగా ఎదురుచూసిన...?? తీరని దాహం...!! రంగంపల్లి అరుంధతి వాడ గ్రామ ప్రజలకు, బోరు వేపించి, వారికి నీటి సమస్య తీర్చిన ముక్కా వారి కుటుంబం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 4 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పుల్లంపేట మండలం రంగంపల్లి పంచాయతీ గొల్లపల్లి అరుంధతి వాడ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి త్రాగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బోరు వేపించి వారి సమస్య తీర్చిన రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి తనయుడు "తెలుగుదేశం యూత్ లీడర్" ముక్కా సాయి వికాస్ రెడ్డి మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , అనంతరం ముక్కా సాయి వికాస్ రెడ్డి గారిని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ని గ్రామ ప్రజలు సన్మానించి, వెంటనే మా ఊరి సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదములు తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి అమ్మే వారి మీద పోలీసులు ఉక్కుపాదం...గంజాయి కేసులో నిందితుడికి రిమాండ్



జనసముద్రంన్యూస్, ఆగష్టు 4,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి.మండల కేంద్రమైన దుర్గి లోని జంగాల కాలనీకి చెందిన ఓ వ్యక్తి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకు న్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం బొల్లెద్దుల కళాసాగర్ అనే వ్యక్తి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని అతడి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం నిందితుడిని గురజాల సబ్ జైలుకు రిమాండ్ కూ పంపినట్లు పోలీసులు చెప్పారు.

## ఎస్‌బీఐలో భారీ ఆదాయాన్ని అందించే 5 పథకాలు.. త్వరలో రెండు స్కీమ్స్ క్లోజ్




దేశంలోని అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అనేక పథకాల ద్వారా ప్రజలు సంపాదించడానికి అనేక అవకాశాలను అందిస్తుంది. బ్యాంక్ సాధారణ కస్టమర్లు, సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ అమృత్ కలాష్, ఎస్‌బీఐ వీకేర్, ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్, ఎస్‌బీఐ సర్వోత్తం వంటి విభిన్న ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాలను అందిస్తోంది...%దేశంలోని అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అనేక పథకాల ద్వారా ప్రజలు సంపాదించడానికి అనేక అవకాశాలను అందిస్తుంది. బ్యాంక్ సాధారణ కస్టమర్లు, సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ అమృత్ కలాష్, ఎస్‌బీఐ వీకేర్, ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్, ఎస్‌బీఐ సర్వోత్తం వంటి విభిన్న ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాలను అందిస్తోంది. ఈ ప్రత్యేక డిపాజిట్లు పదవీకాలం, మొత్తం, పెట్టుబడిదారుడిపై ఆధారపడి ఉంటాయి. విశేషమేమిటంటే వీటిలో రెండు పథకాలు కూడా త్వరలో క్లోజ్ కాబోతున్నాయి. ఎస్‌బీఐ పథకాలు పెట్టుబడిదారులకు ఎలా, ఎంత ఆదాయాన్ని అందిస్తున్నాయో తెలుసుకుందాం ఎస్‌బీఐ అమృత్ కలాష్: సాధారణ ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ పోలిస్తే ఎస్‌బీఐ అమృత్ కలాష్ స్పెషల్ ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు అధిక రాబడిని ఇస్తుంది. అమృత్ కలాష్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2024. ఈ పథకం పెట్టుబడిదారులకు 7.10 శాతం రాబడిని ఇస్తుంది. అలాగే పథకం కాలవ్యవధి 400 రోజులు. సీనియర్ సిటిజన్లు ఈ పథకంలో 0.50 శాతం అంటే 7.60 శాతం ఎక్కువ రాబడిని పొందుతారు. ఈ పథకం 31 మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐకి చెందిన వీకేర్ స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌లో సీనియర్ సిటిజన్లు మాత్రమే పెట్టుబడి పెట్టగలరు. ఈ పథకంలో సీనియర్ సిటిజన్లు 5 నుండి 10 సంవత్సరాల కాలానికి అధిక రాబడిని పొందుతారు. %వాదీ× ఔవఝుతీవ%లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2024. ఎస్‌బీఐ సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం ఎక్కువ రాబడిని ఇస్తోంది. రెగ్యులర్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు 3.50 శాతం, 7.50 శాతం మధ్య మారుతూ ఉంటాయి. ఎస్‌బీఐ వీకేఆర్ స్పెషల్ ఎఫ్‌డీపై బ్యాంక్ 7.50 శాతం రాబడిని ఇస్తుంది. ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్: గ్రీన్ డిపాజిట్ పథకం కింద సీనియర్ సిటిజన్లు 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిలో 7.15 శాతం రాబడిని పొందవచ్చు. 2222 రోజుల కాలానికి రిటైల్ డిపాజిట్లపై బ్యాంక్ 7.40 శాతం రాబడిని ఇస్తోంది. సాధారణ కస్టమర్‌లు 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.65 శాతం సంపాదించవచ్చు. 2222 రోజుల కాలవ్యవధికి రిటైల్ డిపాజిట్లపై బ్యాంక్ 6.40 శాతం ఆఫర్ చేస్తోంది. ఈ పథకం బ్రాంచ్ నెట్‌వర్క్ ద్వారా అందుబాటులో ఉంది. అలాగే త్వరలో యోనో (%ూచీూ%), ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు (%×చీదీ%) వంటి ఇతర డిజిటల్ ఛానెల్‌ల ద్వారా అందుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐ ఉత్తమమైనది మైనర్లు, ఎన్ఆర్ఐలు ఎస్‌బీఐ బెస్ట్ టర్మ్ డిపాజిట్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టలేరు. ఎస్‌బీఐ బెస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద, బ్యాంక్ రెండేళ్ల కాలవ్యవధికి 7.4 శాతం వడ్డీని అందిస్తుంది. ఏడాది కాలానికి వడ్డీ రేటు 7.10 శాతం. సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం ఎక్కువ వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటిజన్లు రెండేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7.9 శాతం వడ్డీని పొందుతారు. వారు ఒక సంవత్సరం పాటు బ్యాంకులో 7.6 శాతం వడ్డీని పొందుతారు. రిటైల్ కస్టమర్ల కోసం కనీస డిపాజిట్ మొత్తం రూ. 15.01 లక్షలు, ఎస్‌బీఐ బెస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద కనీస మొత్తం రూ. 2 కోట్ల వరకు ఉంటుంది. ఎస్‌బీఐ బెస్ట్ టర్మ్ డిపాజిట్ కింద బల్క్ డిపాజిట్లను బ్యాంక్ అనుమతించింది. డిపాజిట్ మొత్తం రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య ఉంటుంది.ఎస్‌బిఐ యాన్యుటీ స్కీమ్‌లో ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టాలి. ఆ తర్వాత కస్టమర్‌కు ప్రతి నెలా వడ్డీతో పాటు అసలు మొత్తం అందుకుంటారు. ఈ వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో మిగిలి ఉన్న మొత్తంపై లెక్కించబడుతుంది. ఎస్‌బీఐ యాన్యుటీ పథకంలో పొందే వడ్డీ ఎఫ్‌డీకి సమానం. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వాడుతున్నారో తెలుసా? నివేదికలు చూస్తే షాకవుతారు



దేశాన్ని కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. జీరో కార్బన్ ప్రయత్నాలలో భాగంగా దేశంలోని అనేక పెద్ద కంపెనీలు హైడ్రోజన్ ఇంధనంపై పనిచేస్తున్నాయి. అయితే దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వినియోగిస్తారో తెలుసా? ఈ విషయం తెలిస్తే మీరు కూడా షాక్ అవుతారు. దేశంలో ప్రతి సెకనుకు డీజిల్ పొగగా మారుతోంది. వాస్తవానికి డీజిల్. దేశాన్ని కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. జీరో కార్బన్ ప్రయత్నాలలో భాగంగా దేశంలోని అనేక పెద్ద కంపెనీలు హైడ్రోజన్ ఇంధనంపై పనిచేస్తున్నాయి. అయితే దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వినియోగిస్తారో తెలుసా? ఈ విషయం తెలిస్తే మీరు కూడా షాక్ అవుతారు. దేశంలో ప్రతి సెకనుకు 2700 లీటర్లకు పైగా డీజిల్ పొగగా మారుతోంది. వాస్తవానికి డీజిల్, పెట్రోల్ వినియోగం డేటాను ప్రభుత్వ జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసింది. ఇందులో కార్సిన్ వినియోగానికి సంబంధించిన నివేదికను కూడా సమర్పించారు. ప్రభుత్వం ఎలాంటి డేటాను సమర్పించిందో కూడా తెలుసుకుందాం. కిరోసిన్ వినియోగం 26 శాతం తగ్గింది: 2013-14, 2022-23 మధ్య సంవత్సర ప్రాతిపదికన దేశంలో కిరోసిన్ లేదా కిరోసిన్ నూనె వినియోగంలో 26% భారీ క్షీణత ఉంది. స్వచ్ఛ ఇంధనాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఇందుకు ప్రధాన కారణం. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (%చీూ%) విడుదల చేసిన డేటా ఎనర్జీ స్టాటిస్టిక్స్ ఇండియా 2024 ప్రకారం.. దేశంలో ఇంధనంగా ఉపయోగించే కిరోసిన్ వినియోగంపై ఇటీవలి ఇంధన విధానాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2013-14 నుండి 2022-23 వరకు వార్షిక ప్రాతిపదికన (%జూ+=%) కిరోసిన్ వినియోగం 25.78 శాతం తగ్గిందని డేటా చూపుతోంది. ఇందులో నిరంతర క్షీణత ఉంది.అన్ని పెట్రోలియం ఉత్పత్తులలో %ుణూ% (డీజిల్) వినియోగం మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2022-23లో 12.05 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. మొత్తం ఇంధన వినియోగంలో డీజిల్ అత్యధికంగా 38.52 శాతం వాటాను కలిగి ఉంది. గతేడాదితో పోలిస్తే పెట్రోల్ వినియోగం 13.38 శాతం, పెట్ కోక్ వినియోగం 28.68 శాతం పెరిగింది. 2021-22లో డీజిల్ వినియోగం 7.66 కోట్ల టన్నులు. ఇది 2022-23లో 12.05 శాతం పెరిగి 8.59 కోట్ల టన్నులకు చేరుకుంది. అంటే దేశంలో ప్రతి సెకనుకు 2700 లీటర్లకు పైగా డీజిల్ వాడుతున్నారు.సహజ వాయువు డేటాసహజవాయువు వినియోగంలో కాలక్రమేణా హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొంది. డేటా ప్రకారం.. 2022-23లో ఇంధన అవసరాల కోసం సహజ వాయువు వినియోగం 7.7 శాతం క్షీణించి 36,383 బిలియన్ క్యూబిక్ మీటర్లకు (బిసిఎం) చేరుకుంది. 2021-22లో ఇది 39,414 బిలియన్ క్యూబిక్ మీటర్లు. అదేవిధంగా ఇంధనేతర ప్రయోజనాల కోసం సహజ వాయువు వినియోగం 2021-22లో 22,077 %దీజవీ% నుండి 2022-23లో 22,319 %దీజవీ%కి 1.1 శాతం స్వల్ప పెరుగుదలతో పెరిగింది. విద్యుత్ వినియోగం ఎరువుల పరిశ్రమలో సహజవాయువు గరిష్ట వినియోగం 32.35 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. దీని తర్వాత రోడ్డు రవాణాతో సహా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (20.06 శాతం) ఉంది. 2012-13లో అంచనా వేసిన విద్యుత్ వినియోగం 8,24,301 గిగావాట్ అవర్ (జిడబ్ల్యుహెచ్) నుంచి 2021-22లో 12,96,300 గిగావాట్లకు పెరిగిందని నివేదిక పేర్కొంది. వార్షిక ప్రాతిపదికన ఇది 5.16 శాతం పెరిగింది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

## టీఎం ఫాస్టాగ్ ఉందా..? ఫాస్టాగ్ మూసేయాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే




పేటీఎం పేమెంట్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వినియోగంపై తన వైఖరిని స్పష్టం చేసింది . దీని ప్రకారం వినియోగదారులు తమ వ్యాలెట్‌లో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వరకు ఎనేబుల్ చేసిన టోల్, పార్కింగ్ వ్యాపారుల వద్ద చెల్లించడానికి ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. అయితే పేటీఎం ఫాస్టాగ్స్‌లో టాప్‌అప్‌లు మాత్రం అందుబాటులోఉండవు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన పాత ఫాస్టాగ్ నుంచి మరొక బ్యాంక్ నుండి పొందినా కొత్త ఫాస్టాగ్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ బదిలీ ఫీచర్ అందుబాటులో లేదు. పేటీఎంపై ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు అమల్లోకి వచ్చిన విషయం విధితమే. ముఖ్యంగా మార్చి 15 నుంచి కొత్త డిపాజిట్ల అంగీకార గడువు అమలులోకి వచ్చినందున పేటిఎమ్ పేమెంట్స్ బ్యాంక్ కష్టమర్లు తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాల సమితిని విడుదల చేసింది. ఈ ఎఫ్ఏక్యూలు పేటీఎం బ్యాంక్ వెబ్ సైట్లో ప్రచురించారు. అలాగే పేటీఎం పేమెంట్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వినియోగంపై తన వైఖరిని స్పష్టం చేసింది . దీని ప్రకారం వినియోగదారులు తమ వ్యాలెట్‌లో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వరకు ఎనేబుల్ చేసిన టోల్, పార్కింగ్ వ్యాపారుల వద్ద చెల్లించడానికి ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. అయితే పేటీఎం ఫాస్టాగ్స్‌లో టాప్‌అప్‌లు మాత్రం అందుబాటులోఉండవు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన పాత ఫాస్టాగ్ నుంచి మరొక బ్యాంక్ నుండి పొందినా కొత్త ఫాస్టాగ్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ బదిలీ ఫీచర్ అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో పేటీఎం ఫాస్టాగ్‌ను ఎలా మూసేయాలో? తెలుసుకుందాం. పేటీఎం ఫాస్టాగ్ మూసేయడానికి సూచనలుపేటీఎం యాప్‌ను తెరిచి సెర్చ్ మెనూలో "ఫాస్ట్ ట్యాగ్ నిర్వహణను ఎంచుకోవాలి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్టాగ్‌కు లింక్ చేయబడిన అన్ని వాహనాల జాబితా వస్తుంది. ఇప్పుడు ఆ పేజీకు సంబంధించిన కుడి ఎగువ విభాగంలో "క్లోజ్ ఫాస్ట్యాగ్ ఎంపిక"ని ఎంచుకోవాలి.ఫాస్ట్ ట్యాగ్ మూసేయాలనుకునే వాహనాన్ని ఎంచుకోవాలి.అనంతరం ప్రొసీడ్‌పై క్లిక్ చేయాలి. కన్ఫర్మేషన్ మెసేజ్ స్క్రీన్‌పై బ్లింక్ అవుతుంది. ఇప్పుడు మీ ఫాస్టాగ్ 5-7 పని దినాలలో మూసివేస్తారు.అమల్లోకి కొత్త నిబంధనలు పేటీటం పేమెంట్స్ బ్యాంక్ ప్రస్తుతం ఉన్న బ్యాలెన్స్‌ల నుంచి నిధులను ఉపసంహరించుకోవడంపై ఎలాంటి పరిమితులు లేవని తెలిపింది. ఖాతాలు, వ్యాలెట్స్‌లో ఇప్పటికే ఉన్న బ్యాలెన్స్‌లు సురక్షితంగా ఉన్నాయని ఆర్బీఐ పేర్కొన్న నేపథ్యంలో డిపాజిట్ చేసిన నిధుల భద్రతకు సంబంధించిన ఆందోళనలను తగ్గిస్తుంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యతను నిపుణులు సూచిస్తున్నప్పటికీ పేటీఎంలో ఉన్న నగదు సురక్షితంగా ఉంది. అయితే వీలైనంత త్వరగా మన సొమ్మును విత్‌డ్రా చేసుకోవడం ఉత్తమమని నిపుణుల వాదన. ముఖ్యంగా బ్యాంకింగ్ నిబంధనలకు అనుగుణంగా సొమ్ముపై పూర్తి బాధ్యత ఖాతాదారుడికే ఉంటుంది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

# మోడీ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. పెట్రోల్, డీజిల్‌పై రూ.15 తగ్గింపు




ఇటీవల పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 2 రూపాయల మేర ధరను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై రెండు రూపాయల మేర తగ్గిస్తే లక్ష్యద్వీప్‌లో మాత్రం ఏకంగా రూ.15 వరకు తగ్గింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనవరి 24న లక్షద్వీప్‌లో పర్యటించారు. ఇటీవల పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 2 రూపాయల మేర ధరను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై రెండు రూపాయల మేర తగ్గిస్తే లక్ష్యద్వీప్‌లో మాత్రం ఏకంగా రూ.15 వరకు తగ్గింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనవరి 24న లక్షద్వీప్‌లో పర్యటించారు. అక్కడ మోడీ బీచ్ కొన్ని చిత్రాలను పంచుకున్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, లక్షద్వీప్‌ను సందర్శించాలని ప్రజలను కూడా విజ్ఞప్తి చేశారు.దీని తర్వాత, ఇప్పుడు ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఆయిల్ శనివారం ఒక పెద్ద నిర్ణయం తీసుకుంది.లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు ఏకంగా రూ.15.3 తగ్గించింది. ఇప్పటివరకు ఇదే అతిపెద్ద తగ్గింపు. ఇండియన్ ఆయిల్ ద్వీపం కోసం ఇంధనాలపై అదనపు పన్నులు విధించింది. కవరత్తి, మినికైలో మౌలిక సదుపాయాలపై ఖర్చును తిరిగి పొందేందుకు ఈ పన్నులు విధించబడ్డాయి. ఇక్కడ ఇంధనానికి డిమాండ్ చాలా తక్కువగా ఉండటం, మారుమూల దీవులకు రవాణా చేయడానికి ఖర్చు ఎక్కువగా ఉండటంతో ఈ పన్నులు కూడా విధింపు ఉంది. గత మూడేళ్లలో లీటరుకు రూ.6.9 చొప్పున పన్ను వసూలు చేశారు.ఇప్పుడు ఖర్చులు పూర్తిగా రికవరీ అయినందున, పెట్రోల్, డీజిల్ ధరల నుండి ఈ పన్ను తీసివేస్తోంది. అన్ని దీవులలో ధరను సమం చేయడానికి లీటరుకు రూ.7.6 మార్జిన్ ఇప్పటికీ అందుబాటులో ఉందని చమురు మంత్రిత్వ శాఖ తెలిపింది.